క్లుప్తంగా

జాగ్రత్తలు పాటించాలి

కొత్తగూడెంరూరల్: జిల్లాలోని రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తడి నేలపై ఉండి మోటార్లను, ఆటో స్టాటర్లను ఆన్ ఆఫ్ చేయొద్దని, ఐఎస్ఐ మార్కు కలిగిన నాణ్యమైన విద్యుత్ పరికరాలు మోటార్లు, ఆటో స్టాటర్లు వైర్లు స్విచ్‌బోర్డులను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ తీగలు కింద పడిన, సంబంధిత లైన్‌మెన్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

జూలూరుపాడు: ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచేందుకు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కృషి చేయాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో జరిగిన ఆశ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతా, శిశు మరణాల రేటు తగ్గించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్‌వీ రాధిక, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై కేసు నమోదు

జూలూరుపాడు: మండలంలోని కొమ్ముగూడెంలో జరిగిన ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై పోటు గణేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 2న కొమ్ముగూడెంకు చెందిన బాదావత్ హేమ్లా రోడ్డు దాటుతుండగా కొత్తగూడెం వైపు నుంచి ఖమ్మం వెళ్తున్న తవేరా వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన హేమ్లా సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు భద్రాచలానికి చెందిన డ్రైవర్ వెంకటరమణపై కేసు నమోదు చేశారు.

గద్దెలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుజాతనగర్: పాత అంజనాపురం గ్రామంలోని ఆదివాసీల నివాసాల వద్ద గల సమ్మక్క, సారలమ్మ గద్దెలను ధ్వంసం చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా సురేష్ మాట్లాడారు. సంఘం మండల కన్వీనర్ మూతి రామకృష్ణ, నాయకులు సోలం నాగరత్నం, బత్తుల కళావతి, కల్తీ చిట్టమ్మ, ఎట్టి అమత, సున్నం స్వాతి, ఎట్టి సావిత్రి, లక్ష్మి, కుంజా రమణ, జబ్బా యమున, బక్కమ్మ పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధే ధ్యేయం

ఇల్లెందురూరల్: నూతనంగా ఏర్పడిన పంచాయతీ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మామిడిగుండాల సర్పంచ్ కుంజ కృష్ణ అన్నారు. మండలంలోని మామిడిగుండాల గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీకి నూతనంగా మంజూరైన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, మంజూరైన పలు అభివృద్ధి పనులపై గ్రామసభలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి యాకరాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు చేయూత

ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి చేయూతనందిస్తామని కళాశాల పూర్వ విద్యారులు స్పష్టం చేశారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ అధ్యక్షతన సోమవారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతుబంధు సమితి రాష్ట్ర సలహాదారు పులిగిళ్ల మాధవరావు మాట్లాడగా పూర్వ విద్యార్థులు పలువురు పెద్దమొత్తంలో ఆర్థిక సాయం అందించారు. పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పర్రె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి రాధాకృష్ణ, సుబ్బారావు, సతీష్, రాధాకృష్ణ, అబ్దుల్లా, బ్రహ్మాజీరావు, సురేష్, మునిగంటి సత్యనారాయణ, అశోక్, విన్సెంట్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

నేడు ప్రజావేదిక

సుజాతనగర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులన్నింటిపై తనిఖీలో వచ్చిన అంశాలను ప్రజావేదికలో చర్చించామన్నారు. ప్రజాప్రతినిధులు, ఈజీఎస్ పథకానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు, ఎస్‌హెచ్‌జీ గ్రామ సంఘాలు, ఉపాధి కూలీలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

వాహనాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో వాహనాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం షాలేమురాజు తెలిపారు. సోమవారం జీఎం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏరియాకు ఆరు వాహనాలు అవసరం కాగా అందుకు సంబంధించిన వివరాలు కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ నెల 22న టెండర్ దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించారు. ఓసీ ప్రభావిత నివాసులు, భూ నిర్వాసితులు, మాజీ కార్మికుల పిల్లలు, నిరుద్యోగులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

ఉద్యోగమే లక్ష్యంగా సాధన..

పోటీ పరీక్షల వేళ గ్రంథాలయాలు కిటకిట

- ఉదయం నుంచి సాయంత్రం వరకు పుస్తకాలతో అభ్యర్థులతో కుస్తీ
- ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యమంటూ వెల్లడి




గ్రంథాలయంలో ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు..

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో నిరుద్యోగుల ఆశలతో ఉండగా, ఏళ్ల తర్వాత ప్రభుత్వం వరుసగా నోటిఫికేషన్లు జారీ చేస్తోంది. ఈ నేపథ్యాన దరఖాస్తు చేసుకొని శిక్షణ పొందుతున్న అభ్యర్థులు.. ఎన్నో ఏళ్ల కష్టానికి ఫలితం దక్కే రోజులు దగ్గర పడుతుండడంతో పుస్తక పఠనకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రం గ్రంథాలయం, స్టడీ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. కొత్తగూడెంతో పాటుగా చుట్టుప్రక్కల ప్రాంతాల నిరుద్యోగులు, అభ్యర్థులు ఉదయాన్నే గ్రంథలయంనకు చేరుకొని రాత్రి వరకు ఇక్కడే పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

సాధించాల్సిందే..

ఈ సారి ఎలాగైనా సరైన ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని, అన్నీ ఇతర పనులను మానుకొని చదువుపై శ్రద్ధ పెడుతున్నారు. పరీక్షలకు తేదీల ప్రకటనలతో ముందస్తు ప్రణాళికలు రచించి అమలు చేస్తున్నారు. కొత్తగూడెంలోని గ్రంథాలయంలో రోజు వారి కన్నా పరీక్షల తేదీల ప్రకటనతో పోటీ పరీక్ష పుస్తకపఠన చేసే వారి సంఖ్య పెరిగింది. ప్రస్తుతం రోజుకు 200 మందికి పైగా అభ్యర్థులు వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీ పుస్తకాలను చదువుతున్నారు. కొద్ది దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇంటి వద్ద నుంచి మధ్యాహ్నంకు లంచ్‌బాక్సులు పట్టుకొని వచ్చి మరి చదువుకుంటున్నారంటే వారి లక్ష్యం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక కొత్తగూడెంలో ఉన్న స్టడీ సెంటర్లలో కూడా అభ్యర్థుల రద్దీ పెరిగింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం జాయినింగ్‌లు ఎక్కువగా ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. స్టడీ సెంటర్లలో కూడా ఫీజు కట్టి చదివేందుకు కూడా అభ్యర్థులు వెనకడడం లేదు. స్టడీ సెంటర్లలో దొరికే స్టడీ మెటీరియల్స్‌ను కొనుగోలు చేసి స్టడీ సెంటర్ల వారు కేటాయించిన సమయాల్లో క్లాసులకు హాజరవుతూనే, ఇంటికి వెళ్లి మళ్లి రివిజన్ చేస్తున్నామని అభ్యర్థులు చెబుతున్నారు.

పరీక్షల తేదీలు ఖరారు..

ప్రభుత్వం ఇటీవల పోటీ పరీక్ష తేదీలను విడుదల చేయడంతో అభ్యర్థులు ఇప్పటి నుంచే ఉరుకులు పరుగులు పెడుతున్నారు. గ్రూప్–1కు సంబంధించి జూన్ 5 నుంచి పరీక్షలు మొదలుకానున్నాయి. వీటితో పాటుగా గ్రూప్–4 జూలై 1 నుంచి ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం ప్రకటనలు చేసింది. హాస్టల్ వెల్ఫేర్ ఆగస్టులో, ఎస్సై మెయిన్స్ పరీక్ష ఏప్రిల్, వీటితో పాటుగా మిగతా పరీక్షలకు సంబంధించిన తేదీలు కూడా క్రమంగా ప్రభుత్వం విడుదల చేస్తుంది.

ఎస్సై ఉద్యోగమే లక్ష్యం



ఎస్సై కావాలనేది నా లక్ష్యం. ప్రిలిమ్స్, ఈవెంట్లు పూర్తికాగా మెయిన్స్ పరీక్షల్లోనూ సత్తా చాటాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నాను. ఈ సారి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కృషితో అందుకు తగ్గట్టుగా శ్రమపడుతున్నా. గ్రంథాలయంలో చదువుకుంటూనే ఇంటి దగ్గర కూడా సమయం దొరికినప్పడల్లా చదువుతున్నా.

– కళ్యాణి, ఎస్సై అభ్యర్థి

ఉద్యోగం సాధిస్తా



పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందేందుకు సాధ్యమైనంత మేర కష్టపడుతున్నా. గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షల పుస్తకాలు చదువుతున్నా. అలాగే, పత్రికలను చదువుతూ ఎప్పటికప్పుడు దేశ, రాష్ట్రాలలో జరిగే రాజకీయ, ఆర్థిక వ్యవహారాల విషయాలపై పట్టు పెంచుకుంటున్నాను.

– వినోద్‌కుమార్, గ్రూప్స్ అభ్యర్థి

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు

పాల్వంచ: ఈనెల 5న వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్వంచకు చెందిన ఎక్స్‌ట్రీం మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. వైట్, బ్లాక్, కటాస్, ఫైట్ విభాగాల్లో జి.కార్తీక్ వరుణ్, ఎండి.సాధిక్‌పాషా, ఎ.చెరిత్, టి.తనూష్, ఎం.శ్రీలక్ష్మీ జాహ్నవి, జి.నిహాల్ చౌదరి, ఎం.చెతన్, కె.సాహస్, పి.చరన్‌సుజన్, బి.శ్రీ విద్య, కె.ధనూష్‌దొరలు పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించారు. వీరిని సోమవారం గ్రాండ్ మాస్టర్ కోనే సూరిబాబు అభినందించారు.

గైర్హాజర్‌పై చర్యలు చేపట్టాలి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే–5షాఫ్ట్ గనిలో 760 మంది మ్యాన్ పవర్‌కు సగం మంది కార్మికులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని, గైర్హాజరు నివారణకు చర్యలు చేపట్టాలని భూగర్భగనుల ఏజెంట్ బి.రవీందర్‌ను ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి.రజాక్ చర్చించారు. సోమవారం ఆయన కార్యాలయంలో గని కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ... వెంటనే గనిలో వీలైనంత త్వరలో మ్యాన్ రైడింగ్ ఏర్పాటు చేయాలని, వైండింగ్ ఇంజన్‌కు జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఏజెంట్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

ఇల్లెందురూరల్: కొమరారంను మండల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలు సోమవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ నాళి కృష్ణవేణి, ఎంపీటీసీ ఆజ్మీర బిచ్చా మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రభుత్వం తక్షనం నూతన మండలం ఏర్పాటుకు చర్యలు తీసుకోని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, అంజయ్య, వెంకటేశ్వర్లు, మల్లేష్, రామారావు, లక్ష్మినారాయణ, కోటేష్, పాషా, రాఘవులు, శంకర్, రాములు, మల్లిపెద్ది శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్యాయత్నం

పాల్వంచ: మద్యం తాగేందుకు భార్య డబ్బులు ఇవ్వలేదనే నెపంతో భర్త కొడిశ చెక్క తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. మండలంలోని దంతెలబోరకు చెందిన గంగల చంద్రయ్య కూలీ పనులతో పాటు గొర్రెలు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మద్యం తాగేందుకు రూ.100 ఇవ్వాలని భార్యను అడగగా ఆమె ఇవ్వలేదు. దీంతో కొడిశ చెట్టు నుండి చెక్క తీసి పొడిగా చేసుకుని తాగిన ఆయన అపస్మారక స్థితికి చేరాడు. దీంతో చంద్రయ్యను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ధర్నాలు..



సూపర్‌బజార్(కొత్తగూడెం): కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐపీకేఎంఎస్ నాయకులు

'ఉపాధిహామీ'కి బడ్జెట్‌ను పెంచాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జాతీయ ఉపాధిహామీ పథకానికి తక్కువ బడ్జెట్ కేటాయించారని, ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ కృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి అమర్లపూడి రాములు మాట్లాడారు. ఉపాధిహామీ పథకానికి 2,75,000 కోట్ల రూపాయలకు బడ్జెట్‌ను పెంచి ప్రతీ వ్యవసాయ కార్మికునికి 200 రోజులు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నూపా భాస్కర్, వెంకటేశ్వరరావు, కోరం జగ్గన్న, గడ్డం పాపమ్మ, బాడిస పాపారావు, సరోజ, బాలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని..

సుజాతనగర్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ మాట్లాడుతూ... ఎన్నికల ముందు కేసీఆర్ నిరుపేదలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి డబుల్ బెడ్ రూం గృహాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారన్నారు. అనంతరం తహసీల్దార్ సునీల్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కోరం జగ్గయ్య, జోగా సారయ్య, పోలేబోయిన కేశవరావు, గడ్డం పాపమ్మ, కృష్ణవేణి, మాధవి, పార్వతి, రమాదేవి, బేగం రామచంద్రు, నరసింహారావు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం సరికాదు..

జూలూరుపాడు: భారతీయ సర్వసమాజ్ మహా సంఘ్(బీఎస్ఎస్ఎం) రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలుపై అసత్య ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు సరికాదని నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు బాధ్యుడైన ఆదివాసీ సంఘం నాయకుడు నర్సింహారావును అరెస్టు చేయాలనే డిమాండ్‌తో జూలూరుపాడులోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చేరుకున్న పోలీసులు నచ్చచెప్పినా వినకపోగా వాగ్వాదానికి దిగారు. చివరకు నర్సింహారావు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించిన వారు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు అందజేశారు. బీఎస్ఎస్ఎం మండల అధ్యక్షుడు భూక్యా రవి, నాయకులు ఊకే భవానీ, భూక్యా జ్యోతి, ఈసం రవి, వెంకన్న, లకావత్ లలిత, బొర్రా నాగమణి, కుదురుపాక నిర్మల, అజ్మీర విజయ పాల్గొన్నారు.



సుజాతనగర్: ధర్నా చేస్తున్న నాయకులు



జూలూరుపాడు: ధర్నా చేస్తున్న బీఎస్ఎస్ఎం కార్యకర్తలు, నాయకులు

'హాత్ సే హాత్ జోడో' పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడెంరూరల్: హాత్ సే హాత్ జోడో యాత్ర పోస్టర్లను కొత్తగూడెంలో సోమవారం ఆవిష్కరించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్ర ఉద్దేశం, పార్టీ విధానాలను ఇంటింటికీ వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు జే.బీ.శౌరి, నాయకులు ఏలూరి రాందాస్, హరిసింగ్, సంగు యాలాద్రి, కపా శ్రీనివాస్, గడ్డం రాజశేఖర్, మహ్మద్ దావుద్, భట్టు మురళి, అజ్మీరా సురేష్‌నాయక్, హెచ్.మధు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ... మంచినీటి సమస్య పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, నిరంజన్, కుమార్, శరత్, పవన్, వంశీ పాల్గొన్నారు.

'బేతంపూడి' సమస్యలపై ..

సుజాతనగర్: బేతంపూడి గ్రామంలో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో సర్పంచ్ బానోత్ లలిత వినతిపత్రం అందజేశారు. తూర్పుగూడెం వాగుపై వంతెన నిర్మాణం చేయాలని, బేతంపూడి రైల్వే స్టేషన్ వరకు బీటీ రహదారి సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలపై వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

గతంలో మాదిరి పనివేళలు కొనసాగించాలి



సమస్యలు వెల్లడిస్తున్న నాయకులు

ఇల్లెందు/ టేకులపల్లి: కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లోని మైనింగ్ స్టాఫ్, ఓవర్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని, పనివేళలు పాత తరహాలోనే కొనసాగించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీసీ ఏరియా నాయకులతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రీజనల్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వాసిరెడ్డి మాట్లాడగా నాయకులు దమ్మాలపాటి శేషయ్య, మిరియాల రంగయ్య, కె.సారయ్య, ఎండీ.నజీర్ అహ్మద్, గుగులోత్ కృష్ణ, కె.సుందర్, మంచాల వెంకటేశ్వర్లు, దాసరి రాజారాం, అఫ్జల్, దేవరకొండ శంకర్ పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు



బహుమతి అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ కనకయ్య

టేకులపల్లి: మండలంలోని కిష్టారం గ్రామంలో ఈనెల 3న ప్రారంభమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు అత్యంత జోష్‌ఫుల్‌గా సోమవారం ముగిసాయి. కడ్డీలో పుఠాన్‌తండా (ప్రథమ), గోందిగూడెం(ద్వితీయ), అల్లిగూడెం, కాలనీనాచారం, కిష్టారం ఎ, కిష్టారం బి జట్లు విజేతలుగా నిలవగా, వాలీబాల్‌లో కొత్తగూడెం ఆర్‌సీ కాలేజీ (ప్రథమ), కిష్టారం ఎ (ద్వితీయ), ఆసుపాక, పద్మాపురం, భీమునిగూడెం, కిష్టారం బి జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య నగదు బహుమతులు అందజేశారు. కంగల వెంకన్న, బొల్లి రామనాథం, చింత రాజు, చింత సురేష్, బొల్లి కృష్ణ, చింత జోగయ్య, జోగ కృష్ణ, చింత వెంకటేశ్వర్లు, పాషా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

12న సేవాలాల్ జయంతి వేడుకలు

టేకులపల్లి: ఈనెల 12న హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన లంబాడీల ఐక్య వేదిక (లైవ్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ భూక్య అజయ్ రాథోడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా సంఘం మండలాధ్యక్షుడు బాదావత్ సురేష్ నాయక్, నాయకులు అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

చుంచుపల్లి: కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు అన్నారు. సోమవారం రుద్రంపూర్ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్నిఆయన ప్రారంభించారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, రామన్, తొగురు రాజశేఖర్, సెక్రటరీ చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసమే బడ్జెట్

పాల్వంచ: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసమే కేసీఆర్ తీసుకొచ్చారని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నూతన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నవభారత్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కుంజ కృష్ణ, సురేందర్, బండ్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పాషా, రామకృష్ణ, ఆర్.లక్ష్మీ కీర్తి, గోపమ్మ, సుశీల, మమత, పాల్గొన్నారు.

అరకొర నిధులు తగదు

కొత్తగూడెంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంవత్సరాలుగా మైనారిటీలపై చిన్న చూపు చూస్తున్నారని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు మైనారిటీలకు రూ.2,200 కోట్ల కేటాయిస్తున్నట్లు ప్రకటించారు కానీ, షాదీముబారక్, మైనారిటీ గురుకులాలు తప్పా ఏ ఒక్క పథకం మైనారిటీలకు ప్రవేశపెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ముస్లిం సమస్యలు పరిష్కరించాలన్నారు.

విద్యారంగానికి తీరని నష్టం

సింగరేణి(కొత్తగూడెం): విద్యారంగానికి ప్రభుత్వాలు తీరని నష్టం చేస్తున్నాయని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వి.సురేష్‌కుమార్ ఆరోపించారు. కొత్తగూడెంలోని జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగానికి కనీసం 30 శాతం నిధుల్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. కిరణ్, ఫెరోజ్, తేజపండు, సాయి, గణేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

సూపర్‌బజార్(కొత్తగూడెం): రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15ను సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. సేవాలాల్‌సేన లీగల్ అడ్వయిజర్ కమిటీ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. జిల్లా అధ్యక్షుడు హరినాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు గుగులోత్ భద్రు, , జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రాందాస్, లచ్చు, పాపాలాల్, మంగీలాల్, కుమార్, నాగరాజు, భూక కృష్ణ, రమేష్, బాబు, ధరావత్ కృష్ణ పాల్గొన్నారు.

స్వప్నకు కలెక్టర్ అభినందన



అభినందిస్తున్న కలెక్టర్ అనుదీప్

సూపర్‌బజార్(కొత్తగూడెం): పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఉన్న సందన్‌ఫూర్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన కొత్తగూడెంలోని రామవరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని కొర్సా స్వప్నను కలెక్టర్ అనుదీప్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో తనను కలిసిన స్వప్నతో పాటు పర్వతారోహణకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కూడా అభినందించారు. 8వ తరగతి చదుతున్న స్వప్న పిన్న వయస్సులోనే ఈ ఘనత సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ కె.స్వర్ణలత పాల్గొన్నారు.

పనిచేయకుండానే చెల్లింపులు

సుజాతనగర్: కూలీలు పని చేయకుండానే ఉపాధి పనుల్లో చెల్లింపులు చేసినట్లు తేలిందని సామాజిక తనిఖీ బృందం తేల్చింది. రెండో విడత సామాజిక తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. సుజాతనగర్‌లో బినామీ పేర్లతో చెల్లింపులు చేసినట్లు తేలిందన్నారు. 400 ఇంకుడు గుంతలను కాంట్రాక్టర్ తవ్వించగా కూలీలు తవ్వినట్లుగా నమోదు చేసి కాంట్రాక్టర్‌కు చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. రైతువేదిక పునాది పనుల్లో కూలీలు పనిచేయకపోయినా కూలీలు పనిచేసినట్లు పేమెంట్లు చేయడం జరిగిందని, ఎవెన్యూ ప్లాంటేషన్ విషయంలో నిబంధనలకు అదనంగా చెల్లింపులు చేశారని తెలిపారు.

విద్యార్థులకు అల్పాహారం

ఇల్లెందురూరల్: మండలంలోని 21 పిట్ ఉన్నతపాఠశాల పదో తరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అరుణ, యశోద, గుగులోత్ కృష్ణ సోమవారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు సహకారం అందించేందుకు పెద్దలు, పూర్వ విద్యార్థులు, రాజకీయ పక్షాలు, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు.

ఏసీడీ చార్జీలు ఉపసంహరించుకోవాలి

విద్యుత్ బిల్లుల్లో ఏసీడీ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు చేపట్టారు. పాల్వంచ, టేకులపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల్లో పార్టీ నాయకులు విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించి స్థానిక విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఏసీడీ చార్జీలతో ప్రజలపై మరింత భారం పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చార్జీలు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



టేకులపల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



పాల్వంచ: ఏడీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు



సుజాతనగర్‌లో..



జూలూరుపాడు: ధర్నా నిర్వహిస్తున్న నాయకులు